క్లుప్తంగా

క్రీడలతో మానసిక ఉల్లాసం

బనగానపల్లె: క్రీడలు మానసికంగా ఉల్లాసాన్ని స్తాయని జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బయ్యన్న పేర్కొన్నారు. బుధవారం మండలం లోని నందవరం జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నందవరం యూత్ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. విజేత జట్లకు దాతల సహ కారంతో రూ.20వేలు, రూ.10వేలు, రూ.5వేలు, రూ.3 వేల నగదు చొప్పున అం దజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ గోగుల రమణ, వైఎస్సార్‌సీపీ యూత్ నాయకులు పీఆర్ భానురెడ్డి, వడ్డె తిరుపాల్, శివ, మారు తి, బాలు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా చూడాలి

కొలిమిగుండ్ల: కుడా కింద రెండు దశల్లో మం జూరైన ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ సుబ్బరాజు, తహసీల్దార్ దోనీ ఆల్‌ఫ్రెడ్ తెలిపారు. బుధ వారం స్థానిక కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, వీఆర్వోలు, వెల్ఫేర్ అసిస్టెం ట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వలం టీర్ల సహకారం తీసుకొని వ్యక్తిగతంగా లబ్ధిదా రులను కలిసి ఇళ్ల నిర్మాణాలు మొదలు పెట్టేలా అవగాహన కల్పించాలన్నారు.

ఉపాధి పనులు కల్పించాలి

కోవెలకుంట్ల: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా అడిగిన వారందరికీ పనులు కల్పించాలని ఏపీఓ శ్రీవిద్య అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్‌కార్యాల యంలో మండలంలోని టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెం ట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ పనులు పూర్తిగా ముగిసినందున ఉపాధి పనులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి కుటుంబానికి వంద పనిదినాలు కల్పించే బాధ్యత ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లపై ఉంద న్నారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు జయభారత్‌రెడ్డి, కొండయ్య పాల్గొన్నారు.

27, 28 తేదీలలో షటిల్, బ్యాడ్మింటన్ టోర్నమెంట్

డోన్: ఈనెల 27, 28వ తేదీలలో స్థానిక బుగ్గన శేషారెడ్డి మెమోరియల్ ఇండోర్ స్టేడియంలో ఉమ్మడి కర్నూలు జిల్లా పురుషుల డబుల్స్ షటిల్, బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. బుధవారం స్థానిక ఇండోర్ స్టేడియంలో టోర్న మెంట్ నిర్వాహకులు, శుభం విల్లా మేనేజింగ్ పార్టనర్స్ అర్జున్‌రెడ్డి, ప్రశాంత్ కొంగటిలతో కలిసి ఆయన టోర్నమెంట్ వివరాలను తెలియ జేశారు. మొత్తం మూడు విభాగాలలో ఈ టోర్న మెంట్ నిర్వహిస్తున్నామన్నారు. ఓపెన్ కేటగిరి 30-40 సంవత్సరాల మధ్యగల వయసు కేటగి రి, 40 సంవత్సరాల పైబడిన వారి కోసం ఓ కేటగిరిలో పోటీలు నిర్వహిస్తామన్నారు. విజేత లైన జట్లకు రూ.25వేలు, రూ.12,500, రూ.7,500, వరుస నగదు బహుమతులతో పాటు ట్రోఫీలను అందజేస్తామన్నారు. ఈ సం దర్భంగా పోటీలలో పాల్గొనే క్రీడాకారులంద రికీ శుభం విల్లా తరుపున ఉచితంగా టీషర్టు లను అందజేయడంతో పాటు భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు వెం కట్రామ్, జహీర్, అనార్, కరుణాకర్, సుమన్, ప్రేం, సిద్దారెడ్డి, జానకిరాముడు, బుజ్జి తదిత రులు పాల్గొన్నారు.

సమాజ సేవలో పాలు పంచుకోవాలి

బేతంచెర్ల: యువత సమాజసేవలో పాలుపం చుకొని ఆదర్శమైన జీవనం గడపాలని మం డల ఖాజీ నూర్ అహ్మద్, వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యులు మూర్తుజావలీ అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీనగర్ కాలనీలోని షాదీఖానా భవనంలో బేతంచెర్ల ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ కమిటీ సభ్యులు మహబూబ్ వలీ, సికిందర్, సద్దామ్, షేక్షా, అక్బాబ్ ఆధ్వ ర్యంలో దాతల సహకారంతో సామూహిక ఉచిత వడుగుల కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా 80 మంది చిన్నారులకు వడు గుల కార్యక్రమం నిర్వహించి, నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. ఈసం దర్భంగా దాతలను ఘనంగా సన్మానించారు.

లైన్‌మెన్‌కు గాయాలు

కోవెలకుంట్ల: స్థానిక సంత మార్కెట్ సమీపం లో బుధవారం జరిగిన విద్యుత్ ప్రమాదంలో లైన్‌మెన్ గాయపడ్డాడు. లైన్‌మెన్ నరసింహా రెడ్డి విద్యుత్ సరఫరాకు సంబంధించి స్తంభం ఎక్కి సరిచేస్తుండగా విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌కు గురయ్యాడు. తోటిసిబ్బంది వెంటనే చికిత్స నిమిత్తం కోవెలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రాథమిక చికిత్స అనంతరం నం ద్యాల ఆసుపత్రికి తరలించారు.

విద్యార్థులకు స్టీల్ గ్లాసులు

బనగానపల్లెరూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో జగ నన్న గోరుముద్ద పథకంలో భాగంగా విద్యార్థు లకు అందిస్తున్న రాగిజావా పంపిణీ చేసేం దుకు అవసరమైన స్టీల్ గ్లాసులు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసినట్లు ఎంఈఓ స్వరూప బుధవారం తెలిపారు. ఎమ్మార్సీ కార్యాలయం లో ఉన్న స్టీల్ గ్లాసులను మండలంలోని అన్ని ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లోని 9830 మంది విద్యార్థులకు అందించేందుకు ఆయా పాఠశా లల్లోని హెచ్‌ఎం, పాఠశాల సిబ్బంది సీఆర్‌పీల ద్వారా పంపిణీ చేస్తునట్లు తెలిపారు. కార్యక్ర మంలో సీఆర్‌పీలు నాగేంద్రుడు, సుధాకర్‌రా వు,ప్రసాద్, శివరామమద్దిలేటి, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాలకు వడదెబ్బ ముప్పు!

- పాడిరైతులు అప్రమత్తంగా వ్యవహించకుంటే నష్టమే
- పశువు కదలికల మేరకు ఆరోగ్య పరిస్థితి గుర్తించాలి
- చిన్నపాటి జాగ్రత్తలే పశువులకు రక్షణ



పశువులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది (ఫైల్)

బనగానపల్లె: ఎండలు మండుతున్నాయి. ఉక్క పోత, వడగాల్పులతో ప్రజలు తల్లడిల్లిపోతున్నారు. ఉదయం పది గంటలు దాటితే బయటకు రాలేని పరిస్థితి. ఉపశమనం పొందేందుకు నానాపాట్లు పడుతున్నారు. ఇక మూగజీవాల పరిస్థితి వర్ణనాతీ తం. ఈ నేపథ్యంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహిం చినా పాడిరైతులు నష్టపోవాల్సి ఉంటుందని హెచ్చ రిస్తున్నారు పశువైద్యులు. వడదెబ్బ సోకితే పశు వులు మృత్యువాతపడే ప్రమాదం లేకపోలేదు. పాడి రైతులు, గొర్రెల పెంపకందారులు మూగజీవాల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. పశువుల కదలిక మేరకు వాటి ఆరోగ్యం అం చనా వేయాల్సి ఉంటుంది. కొద్దిపాటి జాగ్రత్తలు పాటిస్తే పశువులు వడదెబ్బకు గురికాకుండా మూగ జీవాలను కాపాడుకోవచ్చు. పశువైద్యులు సైతం తమవంతుగా గ్రామాల్లో పర్యటిస్తూ మూగజీ వాలకు వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు పాడి రైతులు, కాపరులకు సలహాలు, సూచనలు చేస్తున్నారు. బనగనపల్లె నియోజకవర్గంలో ఎద్దులు, ఆవులు 13,874, బర్రెలు 72,560, గొర్రెలు 2,04,845, మేకలు 86,495 ఉన్నట్లు అధికారుల అంచనా.

నియోజకవర్గంలో పశు సంపద వివరాలు

మండలం	ఎద్దులు, ఆవులు	బర్రెలు	గొర్రెలు	మేకలు
బనగానపల్లె	4,631	26,906	51,540	17,638
అవుకు	5,171	14,334	55,653	29,352
కొలిమిగుండ్ల	1,267	10,471	56,999	27,219
సంజామల	1,909	12,410	30,792	8,835
కోవెలకుంట్ల	896	8439	9,861	3,451

శరీర ప్రక్రియ మందగిస్తుంది

వేసవిలో పశువుల శరీర ఉష్ణోగ్రత కంటే బయటి ఉష్ణోగ్రత అధికమైనప్పుడు మేదడులోని హైపోదా లమస్ స్వేధ గ్రంథుల నిర్వాహణపై పర్యవేక్షణ కోల్పోతాయి. చమట ద్వారా శరీరంలోని ఎలక్ట్రో లైట్స్ కోల్పోయి శరీర ప్రక్రియ మందగిస్తుంది. తద్వారా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. శ్వాస, గుం డె, నాడి వేగం పెరుగుతాయి. మూత్రపిండాలు సరిగా పని చేయకపోవడంతో మూత్ర విసర్జన కుం టుపడుతుంది. దీంతో పశువులు అపస్మారక స్థితి లోకి వెళ్లిపోయి శ్వాస అడక మరణించే ప్రమాదం ఉంది. వడదెబ్బ తగిలిన పశువుల శరీర ఉష్ణోగ్రత 103 డిగ్రీల కంటే ఎక్కువగా ఉంటుంది. చర్మం సున్నితత్వం కోల్పోయి గట్టిపడుతుంది. నోటి వెంట సొంగ కారుతుంది. నీడ కోసం చెట్టుకిందకు చేరి కూలబడుతాయి. శ్వాస పీల్చడం కష్టమవుతుంది. వడదెబ్బ ప్రభావంతో చూడి పశువుల్లో పాల దిగుబడి తగ్గిపోతుంది. వడదెబ్బతో దూడల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుంది. దూడలకు అతిసార వ్యాధి వ్యాపించే ప్రమాదం లేకపోలేదు.

నివారణ చర్యలు

ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు పశువులను బయ టకు వదలకూడదు. ఉదయం సాయంత్రం మాత్రమే పశువులను బయట వదలాలి. రోజుకు మూడు, నాలుగు మార్లు చల్లటి నీటితో కడగాలి. నాటుజాతి పశువుల కంటే సంకర జాతి అవులు, గేదెలు త్వరగా వడదెబ్బకు గురవుతాయి. వాటిపై తరచుగా చల్లని నీటిని చల్లుతూ ఉండాలి. గాలి బాగా తగిలేలా ఎత్తున పశువుల కొట్టాన్ని గడ్డితో నిర్మించాలి. రేకుల కప్పులు ఉన్న పశువుల షెడ్లపై గడ్డిని కప్పి మధ్యాహ్న సమయంలో నీరు చల్లుతూ ఉండాలి. వడగాల్పుల ప్రభావం పడకుండా గోనెసంచి పరదాలను ఏర్పాటు చేసుకుంటే చాలా రక్షణ.

పాడిరైతులు అప్రమత్తంగా ఉండాలి



వేసవిలో పాడిరైతులు అప్రమత్తంగా ఉండాలి. నోరులేని జీవాలు ఏమి చెప్పలేని పరిస్థితి. వాటిపై కదలిక మేరకు ఆరోగ్యాన్ని అంచా వేయాల్సి ఉం టుంది. వడదెబ్బకు గురైందని అనుమానం వస్తే వెంటనే పశువును చల్లని గాలి వీచే ప్రదేశానికి మార్చాలి. శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి చేరుకోడానికి చల్లని నీటితో కడగాలి. పశువైద్యాధికారులను సంప్రదించాలి. వేడిని తగ్గించే ఇన్‌జక్షన్ వేయించాలి. రక్తంలో అవసరమైన సైలైన్ ఎక్కించితే పశువులు నీరసం నుంచి బయటపడుతాయి.

– మారుతిసకారామ్, ఏడీపీ బనగానపల్లె పశుసంవర్ధక శాఖ

నేడు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

కోవెలకుంట్ల: మండలంలోని గుళ్లదూర్తి గ్రామంలో రూ. 86.80 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను గురువారం ప్రారంభించనున్నారు. రూ. 35 లక్ష లతో గ్రామ సచివాలయ, రూ. 21.80 లక్షలతో రైతుభరోసా కేంద్రానికి నూతన భవనాలు నిర్మిం చారు. అలాగే గ్రామంలోని వివిధ కాలనీల్లో రూ. 30 లక్షలతో సీసీరోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో పనుల ప్రారంభోత్సవానికి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు పేరా నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు.

వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

డోన్ టౌన్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రంథా లయశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ శాఖ అధికారి రాధాభాయి తెలిపారు. స్థానిక గ్రంథాల యంలో బుధవారం విద్యార్థులకు వివిధ రకాల ఆటలతో పాటు కథలు, పస్తక పఠనం చేయిం చారు. ఈ శిబిరం జూన్ 11వ వరకు నిర్వహిస్తు న్నట్లు అమె తెలిపారు.

ప్రశాంతంగా పాలిసెట్ పరీక్ష

బేతంచెర్ల: మండల కేంద్రమైన బేతంచెర్ల పట్టణం లో శేషారెడ్డి ఉన్నత పాఠశాల, సెంట్ ఆన్స్ ఉన్నత పాఠశాలల్లో బుధవారం పాలిసెట్ ప్రవేశ పరీక్ష ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రశాంతంగా జరిగింది. శేషారెడ్డి ఉన్నత పాఠశాల్లో 300 మందికి గాను 272 మంది, సెం ట్ ఆన్స్ ఉన్నత పాఠశాల్లో 160 మంది విద్యా ర్థులుగాను 138 మంది పరీక్ష కు హాజరయ్యాని కళాశాల ఓఎస్డీ రాజేష్ తెలిపారు.

భూ పంపిణీకి సిద్ధం చేయండి

- డోన్ ఆర్డీఓ వెంకటరెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకటరెడ్డి

బనగానపల్లెరూరల్: ప్రభుత్వం త్వరలో భూమిలేని పేదలకు భూ పంపిణీ చేయనుందని, అసైన్డ్ భూముల సర్వే ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆర్డీఓ వెంకటరెడ్డి ఆదేశించారు. బుధవారం స్థానిక పొదుపు భవనంలో అవుకు, బనగానపల్లె మండ లాలకు చెందిన తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, వీఆర్‌ఓ, సచివాలయాల సర్వేయర్లుతో రివ్యూ నిర్వ హించారు. ఇప్పటికే అన్ని గ్రామాల్లో అసైన్డ భూములను పేదల పంపిణీ కోసం సర్వే పూర్తి చేయడం జరిగిందని, మరోసారి ఆయా గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ బంజరు భూములను వీఆర్‌ఓ, సచి వాలయాల సర్వేయర్లు పరిశీలించాలన్నారు. అలాగే గుర్తించిన భూములను సబ్ డివిజన్ చేసి, పేదలకు భూపంపిణీ చేసేందుకు లబ్ధిదారులను గ్రామ సభ ద్వారా గుర్తించాలన్నారు. భూపంపి ణీపై మరోసారి రివ్యూ నిర్వహించడం జరుగుతుం దని, అప్పటికంతా ఆయా గ్రామాల్లో ఎంత మేర ప్రభుత్వ భూమి ఉంది, లబ్ధిదారులు ఎంత మంది తదితర పూర్తి సమాచారంతో వీఆర్‌ఓ, సర్వేయర్లు రావాలన్నారు. కార్యక్రమంలో డోన్ డివిజన్ సర్వే యర్ చంద్రశేఖర్, మండల డిప్యూటీ తహసీల్దార్ కిశోర్‌కుమార్‌రెడ్డి, ఆర్‌ఐ రాఘవేంద్రప్రసాద్, అవుకు తహసీల్దార్ శ్రీనివాసులు మండల సర్వే యర్లు తదితరులు పాల్గొన్నారు.

సివిల్‌సప్‌లై గోదాం తనిఖీ

కోవెలకుంట్ల: స్థానిక సివిల్ సప్‌లై గోదామును బుధ వారం ఆర్డీఓ వెంకటరెడ్డి తనిఖీ చేశారు. గోదాము నుంచి ప్రతి నెలా బియ్యం, చక్కెర, కందిపప్పు తది తర నిత్యావసరాలను కోవెలకుంట్ల, సంజామల, ఉయ్యాలవాడ, దొర్నిపాడు మండలాల్లోని చౌక దుకాణాలను సరఫరా చేస్తున్నారు. ఈ మేరకు గోదాములో ఉన్న స్టాక్ వివరాలు, రికార్డులను ఆర్డీఓ పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పుష్పకుమారి, డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్, ఆర్‌ఐ ఇమ్రాన్, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

ఘనంగా మైల తిరుణాల



మైల తిరునాల సందర్భంగా రథాన్ని లాగుతున్న దృశ్యం

కోవెలకుంట్ల: పట్టణంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సహిత పాండురంగ విఠలేశ్వరుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం మైల తిరుణాలను ఘనంగా నిర్వహించారు. రథోత్సవాన్ని పురష్కరించుకుని మంగళవారం ఆలయం నుంచి గాంధీసెంటర్ వరకు భక్తులు రథాన్ని లాగారు. మైల తిరుణాల సందర్భంగా అర్చకులు వేణుగోపాలాచార్యులు, సుదర్శనాచార్యులు ఆలయంలో పంచామృతాభిషే కం, స్త్రీసూక్త, భూసూక్త, విధానేన అభిషేకాలు, సం ప్రోక్షణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. తేరు వద్ద అష్టోత్తర శతనామావళి, మంత్రపుష్పం, మంగళహారతి నిర్వహించి రథాన్ని లాగారు. గాంధీ సెంటర్ నుంచి రథం పాండురంగ స్వామి ఆలయం వరకు కొనసాగింది. గురువారం వసంతోత్సవం, స్వామివారి చక్రస్నానం, నాకబలి కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నట్లు ఆలయ ధర్మ కర్త రాంభూపాల్‌రెడ్డి పేర్కొన్నారు.

రసవత్తరంగా గుర్రపుబండి పరుగు పందెం పోటీలు



గుర్రపుబండి పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

కోవెలకుంట్ల: పట్టణంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సహిత పాండురంగ విఠలేశ్వరుడి బ్రహ్మోత్సవా లను పురష్కరించుకుని బుధవారం స్థానిక ఆర్ అండ్‌బీ రహదారిలో నిర్వహించిన గుర్రపుబండి పరుగు పందెం పోటీలను రసవత్తరంగా సాగాయి. పెద్దసైజు గుర్రం బండి పోటీల్లో నంద్యాల, బనగా నపల్లె, కోవెలకుంట్ల, ఆళ్లగడ్డ మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన 10 గుర్రాలు పాల్గొన్నాయి. కోవెలకుంట్ల మండలం సొదరదిన్నెకు చెందిన వెం కటస్వామి గుర్రం ప్రథమ స్థానంలో నిలిచి రూ. 10వేలు కైవసం చేసుకుంది. ఆళ్లగడ్డ మండలం నల్ల వాగుపల్లె ఉసేన్‌బాషా, బనగానపల్లెకు చెందిన ఖాజ గుర్రాలు రెండు, మూడు స్థానాల్లో రూ. 5 వేలు, రూ. 3 వేలు బహుమతులు కైవసం చేసుకు న్నాయి. పట్టణానికి చెందిన సహదేవరెడ్డి, లక్ష్మి నర సింహ, ఓబులపు బోరెడ్డి సన్స్ ఆర్థిక సహకారంతో బహుమతులు ప్రదానం చేశారు.

హోరాహోరీగా బండలాగుడు పోటీలు



ఎడ్ల బండ పోటీలను ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ నేత చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి..

అవుకు: పట్టణంలో వెలసిన శ్రీ భూలక్ష్మీ సమేత చెన్నకేశవ స్వామి తిరుకల్యాణ మహోత్సవాలను పురష్కరించుకుని బుధవారం నిర్వహించిన ఎద్దుల బండలాగుడు పోటీలు హోరాహోరీగా జరిగాయి. స్థానిక పట్టణంలోని హైస్కూల్ గ్రౌం డ్‌లో జరిగిన ఈ పోటీలను వైఎస్సార్‌సీపీ నేత చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. నంద్యాల జిల్లా పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన బోరెడ్డి కేశవ రెడ్డి వృషభాలు మొదటి బహుమతి రూ.80వేలను, అనంతపురం జిల్లా చక్రాయపేట గ్రామానికి చెందిన ఏదులరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి వృషభాలు రెండవ బహుమతిగా రూ.60వేలు, నంద్యాల జిల్లా చిన్న కానాల గ్రామానికి చెందిన గుండం చెన్నారెడ్డి వృషభాలు మూడవ బహుమ తిగా రూ.40వేలు కైవసం చేసుకున్నాయి. అదే విధంగా అనంతపురం జిల్లా సోడనపల్లె గ్రామానికి చెందిన లింగుట్ల ప్రసాద్ నాయుడు వృషభాలు నాల్గోవ బహుమతిగా రూ.20వేలు, నంద్యాల జిల్లా సీసంగుంతల గ్రామానికి చెందిన లం మధన్ మోహన్ రెడ్డి వృషభాలు ఐదవ బహు మతిగా రూ.10వేలు, అవుకు గ్రామానికి చెందిన కనిగిరి పెద్ద శేషన్న వృషభాలు ఆరవ బహుమతి రూ.5వేలను దక్కించుకున్నాయి. గెలుపొందిన వృషభాల యాజమాన్యాలకు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి నగదు బహుమతులను అందజేశారు. కార్య క్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత చల్లా సూర్యప్రకాశ్ రెడ్డి, ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, అవుకు సొసైటీ అధ్యక్షుడు చల్లా విజయభాస్కర్ రెడ్డి, ఉపసర్పంచ్ చల్లా రఘునాథ్ రెడ్డి, నాయ కులు దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాస రెడ్డి, మొట్ల రామిరెడ్డి, బత్తిని మద్దిలేటి గౌడ్, సీఐ మధుసూదనగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే మా అభిమతం !

- అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ ఫలాలు
- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

అవుకు: ప్రజా సంక్షేమం, అభివృద్ధే మా అభిమ తమని, ఆ దిశగా పార్టీలు, వర్గాలు, కులమతాలకు అతీతంగా అర్హుందరికీ ప్రభుత్వ ఫలాలు అం జేస్తున్నామని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా వైఎ స్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేసిందన్నారు. మండల పరిధిలోని చనుగండ్ల గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మీ, అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీ నర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, సర్పంచ్ వల్లపురెడ్డి లచ్చమ్మ, ఎంపీడీఓ అజాంఖా న్, తహసీల్దార్ శ్రీనివాసులు తదితర అధికారులతో కలిసి ఎమ్మెల్యే గ్రామంలో విస్తృతంగా పర్యటిం చారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించిన ఎమ్మెల్యే కాటసాని ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అర్హత ఉండికూడా సంక్షేమ పథకాలు అందనివారు ఉంటే తమ దృష్టికి తేవాలని, అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి ఆయా కుటుంబాలకు వర్తించిన సంక్షేమ పథకాల వివరాల బుక్‌లెట్‌లను లబ్ధిదారు లకు అందజేశారు. సీసీ రోడ్లు నిర్మించాలని కాలనీ ప్రజలు కోరగా త్వరలో చేపడుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వీధిలైట్లు లేక ఇబ్బంది పడు తున్నామని మహిళలు తెలుపగా అసంతృప్తికి గురైన ఎమ్మెల్యే కాటసాని సంబంధిత అధికారిని పిలిపించి ఏంటిదని ప్రశ్నించారు. ఇక్కడ కరెంటు స్తంభాలు లేనందున వీధిలైట్లు వేయలేకపో యామని తెలుపగా వెంటనే సమస్యను పరిష్కరిం చాలని ఆదేశించారు. అనంతరం కాటసాని మాట్లా డుతూ ప్రజల వద్దకు పాలన ఇలాగే కొనసాగించేం దుకు మరోమారు వైఎస్సార్‌సీపీని ఆశీర్వాదిం చాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలను కోరారు. కార్యక్రమంలో డీటీ ప్రసాద్‌బాబు, ఏఓ ప్రసాద్‌రావు, ఈఓఆర్డీ రామకృష్ణవేణి, డాక్టర్ ఐశ్వర్య, ఏఈలు కృష్ణారెడ్డి, పక్కీరయ్య, కరిముల్లా, గౌస్, ఏపిఓ అనీఫా, ఏపీఎం విజయగోపాల్, అవుకు మండల సచివాలయ కన్వీనర్ తల్లం సుబ్ర హ్మణ్యం, వైఎస్సార్‌సీపీ నాయకులు వల్లపురెడ్డి రామిరెడ్డి, సుంకిరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, మహే శ్వరరెడ్డి, సందీప్‌రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, గెలగాణి అయ్యపురెడ్డి, జట్టి రవీంద్రారెడ్డి,గుర్రెడ్డి, పార్థసా రథి రెడ్డి, చల్లా విక్రాంత్ రెడ్డి, చల్లా చరణ్ రెడ్డి, చల్లా చైతన్య రెడ్డి, నాగేశ్వరరెడ్డి, తిరుమలేష్ రెడ్డి,పు రుషోత్తం నాయుడు, దండుసోమయ్య, శ్రీరాముల శేఖర్, సాల్‌మాన్, దేవరత్నం పాల్గొన్నారు.

రైతుల పక్షపాతి.. వైఎస్ జగన్

తండ్రి దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి లానే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల పక్ష పాతి అని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. చనుగొండ్ల గ్రామంలో రూ.21.80లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని ప్రజలను ఉద్దేశించి మాట్లాడా రు. జగనన్న ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. పెట్టుబడి సాయం నుంచి దిగుబడులు అమ్ముకునేంత వరకు ప్రభుత్వం బాధ్య తగా వ్యవహరిస్తుందని, రైతులకు అన్నివిధాలుగా అండగా నిలుస్తుందని గుర్తు చేశారు.

తాతా... బాగున్నావా!



మల్లు పుల్లారెడ్డితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా చనుగొండ్ల గ్రామంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వృ ద్ధుడు మల్లు పుల్లారెడ్డి కూర్చున్న అరుగుపై కూర్చుని ఆప్యాయంగా పలుకరించారు. తాతా... బాగున్నావా... ఆరోగ్యం ఎలా ఉం ది... అంటూ ఆరా తీశారు. ఎమ్మెల్యే స్వయంగా పలుకరించడంతో మల్లు పుల్లారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. అంతా బాగుంది నాయనా అని అన్నారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ఎమ్మెల్యే అడుగగా రైతు భరోసా వస్తుంద ని, వైద్య సేవలు బాగున్నాయని వృద్ధుడు సంతృప్తి వ్యక్తం చేశారు.

నవ రత్న పథకాలతో పేదల జీవితాల్లో నవశకం

- మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు
- ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి

డోన్ టౌన్: నవ రత్నాల పథకాలతో పేద, మధ్య తరగతి ప్రజల జీవితాల్లో నవ శకం మొదలైందని రాష్ట్రమీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండ లంలోని గోసానిపల్లె గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తు ఇప్పటి వరకు లబ్ధిపొందిన వివరాల బుక్ లెట్‌లను అందజేశారు.అనంతరం వారు మాట్లా డుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కులమతాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథ కాలను అందిస్తుందన్నారు. గత ప్రభుత్వ పరిపాల నకు మన ప్రభుత్వానికి మధ్య తేడాను గమనించా లన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు రాజ్‌కు మార్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ రామచం ద్రుడు, సర్పంచ్ బాలమ్మ, ఎంపీటీసీ మధన్‌గో పాల్, వైఎస్సార్‌సీపీ నాయకులు మాధవస్వామి, మధుసూదనరెడ్డి, చంద్రకళాధర్‌రెడ్డి, సుధాకర్ తది తరులు పాల్గొన్నారు.

బియ్యం అందేలా చర్యలు

బేతంచెర్ల: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు సకాలంలో ప్రభుత్వ చౌక దుకాణం బియ్యం అం దేలా చూస్తామని తహసీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు కేంద్రాలకు సకాలంలో బియ్యం అంద కపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని తహసీ ల్దార్ కు విన్నవించారు. స్పందించిన తహసీల్దార్ ఇక నుంచి ప్రతి నెలా 5లేదా 6వ తేదీలలో అంగన్ వాడీ కేంద్రాలకు బియ్యం అందజేయాలని ఎండీ యూలకు సూచించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ శ్రీదేవి, ఎండీయూలు రామనాయుడు, మహేంద్రా రెడ్డి పాల్గొన్నారు.

గొర్రెల పెంపకందారులు అప్రమత్తంగా ఉండాలి

డోన్ : గొర్రెలకు సీజన్లలో సోకే వ్యాధుల పట్ల పెంపకందారులు అప్రమత్తం గా ఉండాలని డోన్ పశువైద్యశాల ఉపసంచాలకులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ శాంతయ్య సూచించారు. స్థానిక గొర్రెల పెంపకం శిక్షణ కేంద్రంలో బుధ వారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు. పశువ్యా ధులతో పాటు సన్నజీవాల సంరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుం దన్నారు. గొర్రెల పోషణ, పెంపకంపై వారు పెంపకందారులకు సంపూర్ణ అవగాహన కల్పించారు. వ్యాధుల నివారణ కోసం తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, యాజమాన్య పద్ధతుల గురించి పెంపకందారులకు వివరించారు. శిక్షణ కేంద్రం సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రామసుబ్బారె డ్డిలు శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పించారు.

వైఎస్ఆర్ బీమా సాయం అందజేత



నగదు అందజేస్తున్న దృశ్యం

బనగానపల్లెరూరల్: మండలం లోని పసుపల గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్నరాజుపాళెం గ్రామానికి చెందిన పోతుగంటినవ నారాయణ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యురాలు పుష్పలతకు వైఎస్సార్ బీమా తక్షణ సాయం రూ.10వేలను పంచాయతీ కార్య దర్శి సుబ్బమ్మతో కలిసి సర్పంచ్ మూలమోహన్‌బాబు అందజేశారు. కార్యక్ర మంలో సచివాలయ వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్,వలంటీర్ రమేష్, గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు పాపన్న తదితరులు పాల్గొన్నారు.